శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## పోలీసు ఉచిత మెగా మెడికల్ క్యాంప్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** పోలీసు సంక్షేమంలో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపును జిల్లా ఎస్పీ విజయరావు శనివారం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించారు తొలుత పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ వైద్య నిపుణులచే క్యాంపును నిర్వహించారు. ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజా సేవకే అంకితమైన పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోండని ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బాగుంటుందని, మంచి ఆహారపు అలవాట్లు కూడా అలవరచుకోవాలని సూచించారు. పోలీసులు ప్రతి నిత్యం విధి నిర్వహణలో 24 గంటలు డ్యూటీ చేయడంలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం, నిర్లక్ష్యం చేయడం వంటివి చేస్తుంటారని, వారందరికీ ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా హెల్త్ చెకప్ చేయించుకుని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలియజేశారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, వారి డ్యూటీ సమయాలు కూడా చాలా భిన్నంగా ఉంటాయని, ఆహారం కూడా సమయానికి తీసుకోలేని పరిస్థితులు ఉంటాయన్నారు. పోలీసు సిబ్బంది వారి కుటుంబాలు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచన చేశారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వాటిని ముందుగానే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్డియాలజీ, న్యూరో సర్జరీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఎండో క్రైనాలజీ, ఆర్థోపెడిక్స్ ఫిజీషియన్, పల్మనాలజీ, గైనకాలజీ, ఆప్తమాలజీ, డెంటల్ వంటి విభాగాలలో ప్రముఖ వైద్య నిపుణులచే పరీక్షలలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ సభ్యుల సహకారంతో నిర్వహించగా డాక్టర్లు సునీల్, జి.వెంకటేశ్వర ప్రసన్న, డి.మధుసూదన్, పి.అశ్విన్‌కుమార్, పి.చైతన్యకుమార్‌రెడ్డి, వినీలాంరెడ్డి, బి.రాజేంద్రరెడ్డి, పి.మాధవ్, కె.చిరంజీవి, కె.కళ్యాణి, విద్య, డి.దినేష్, వీరనారాయణ, కృష్ణకుమార్, పవన్‌కుమార్, రామ్‌ప్రసాద్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం



**బుచ్చి అక్టోబర్ 29 ప్రభాతవార్త** దివంగతనేత మాజీ మంత్రి మాతండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరును నెల్లూరు బ్యారేజికి పెట్టిన మనస్సున మారాజు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. మండలంలోని కొట్టాలు గ్రామంలో ఆయన జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి నాయకులతో కలిసిపాలాభిషేకం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు జీవితాంతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి తమ కుటుంబం రుణపడి ఉంటుందని అన్నారు.నాతమ్ముడు మాజీ మంత్రి అనీల్‌కుమార్‌యాదవ్ చేసిన కృషి కి ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మెన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ,బుచ్చి నగరపాలక పంచాయితీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు దివంగత మాజీ మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు నెల్లూరు బా ్యరేజికి పెట్టడం ఎంతో శుభపరిణామనని అన్నారు.ఆయన మంత్రిగా ఉన్న సమయంలో జిల్లా రైతాంగానికి ఎంతో మేలు చేశారని వారు కొనియాడారు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అనే పేరు వింటేనే జిల్లా రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తారని చెప్పారు .జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఆయన చేసిన కృషి అద్భుతమని కొనియాడారు. ఆమహానీయుని పేరు నెల్లూరు బ్యారేజికి పెట్టడం అభినందనీయమని అన్నారు. పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు.బుచ్చి నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మండల కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,వైసిపి నాయకులు మోర్ల మురళీ,యిన్నమూరి నరసింహరావు, ఇప్పగుంట విజయ్‌భాస్కర్‌రెడ్డి తహసిల్దారు ప్రమీలా, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,మోర్ల జయంతి,శ్రీదేవి,పుట్టా లక్ష్మీకాంతమ్మ, రాచూరు సత్యనారాయణ, కోడూరు మధుసూదన్‌రెడ్డి,డాక్టర్ అల్లాబక్ష , భరత్ ,బట్టా ప్రవల్లిక,విల్సన్, శ్రావణ్‌కుమార్,మస్తానయ్య,చెల్లాయపాళెం మురళీ,పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వృత్తివిద్యాశాఖ అధికారిగా మధుబాబు బాధ్యతల స్వీకరణ



**నెల్లూరు,అక్టోబరు29 ప్రభాతవార్త-విద్య** పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా వృత్తి విద్యాశాఖ అదికారిగా కె.మదుబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకముందు డివిఈఓగా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ ఏ.శ్రీనివాసరావు ఇంటర్‌బోర్డు జాయింట్ సెక్రటరీగా నియమితులు కావటంతో ఇనమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.మధుబాబును ఉన్నతాధికారులు డివిఈఓ(ఎఫ్ఏసీ)గా నియమించారు. కాగా జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారిగా మధుబాబు నియమితులు కావటం పట్ల అద్యాపకులు, సిబ్బంది, లెక్చరర్స్ అసోసియేషన్ నాయుకలు హర్షం వ్యక్తంచేశారు.

# జిల్లావ్యాప్తంగా పదిలక్షల మొక్కలు నాటాలి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 29 ప్రభాతవార్త** జిల్లావ్యాప్తంగా నవంబరు నెల చివరిలోగా పది లక్షల మొక్కలను నాటి పచ్చదనం పెంపొందించేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సామాజిక వన విభాగం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా అటవీ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 33 శాతం పచ్చదనం వుండాల్సివుండగా 20 శాతమే మాత్రమే వుందన్నారు. ఈ నేపధ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం ఈ ఏడాది 10,440 హెక్టార్లలో పదిలక్షల మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఇందుకోసం అన్ని ప్రభుత్వశాఖలు తమ వంతు సహకారం అందించాలన్న చక్రధర్‌బాబు నిర్ణీతలక్ష్యాన్ని నవంబరు నెలాఖరు నాటికి సాదించేలా కృషిచేయాలన్నారు. అటవీ సెటిల్‌మెంట్ అధికారి రెవెన్యూశాఖల సమన్వయంతో రిజర్వ్‌ఫారెస్ట్‌లో కూడా కార్యాచరణ ప్రణాళిక ద్వారా పచ్చదనాన్ని మరింత విస్తరింపజేయాలన్నారు. ఇక జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలన్న కలెక్టర్ కాలనీల్లోని ప్రతి ఇంటి వద్ద ఒక మొక్క తప్పనిసరిగా నాటించాలన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, భవనాల ప్రాంగణాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్న చక్రధర్‌బాబు మొక్కల పెంపకంలో సచివాలయ సిబ్బందిని..ప్రభుత్వేతర సంస్థలను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. అన్ని చెరువుల చుట్టూ మొక్కలను పెంచాలన్న ఆయన నూనె, ఇంధన, సిమెంట్ ఉత్పత్తి కేంద్రాల వద్ద కాలుష్య నియంత్రణ కోసం విరివిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కను నాటడంతోపాటు దానికి సంరక్షణ ఏర్పాట్లు కూడా తప్పనిసరిగా చేసి ఫోటోతో సహా నివేదికలు పంపాలన్నారు. సమావేశంలో పాల్గొన్న సామాజిక వన విభాగం డివిజనల్ అధికారి శ్రీనివాసులు ఈ సందర్భంగా జిల్లాలోని నర్సరీలు..అటవీవిస్తీర్ణ..పచ్చదనం పెంపుదల తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నెల్లూరు నగరపాలకసంస్థ కమీషనర్ దామలచెరువు హరిత, ఏఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అటవీశాఖాధికారి చంద్రశేఖర్, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, జిల్లా పంచాయితీ అధికారి ధనలక్ష్మి, జిల్లా వ్యవసాయశాఖాధికారి సుధాకర్‌రాజు, జిల్లా సహకారశాఖాధికారి తిరుపాల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ రంగవరప్రసాద్, ఏంపిఎంఐపీ ప్రాజెక్ట్ డైరక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ వెంకట్రావ్, గృహనిర్మాణసంస్థ ప్రాజెక్ట్ డైరక్టర్ నాగరాజు, ఉద్యానశాఖ ఏడి సుబ్బారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజశేఖర్, కావలి సబ్‌డిఎఫ్ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ రంగానికి కృష్ణంరాజు సేవలు ఎనలేనివి



**నెల్లూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త-హరనాథపురం** సినీ రంగానికి ప్రముఖ నటుడు, దివంగత కృష్ణంరాజు సేవలు ఎనలేనివని సృజన, సాహిత్య సాంస్కృతిక వేదిక అద్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ పేర్కొన్నారు. శని వారం రెబల్ స్టార్ కృష్ణంరాజు సంస్మరణ సభ స్ధానిక పురమందిరంలో జరిగింది. ఈసంరద్భంగా పలువురు కళాకారులు కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మా ట్లాడుతూ కృష్ణంరాజు నటనతో అభిమానులను దశాబ్దాలపాటు అలరించారన్నారు. తాను పోషించిన పాత్ర లకు పూర్తిస్ధాయిలో న్యాయం చేకూరి కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నారని కొనియాడారు. అనంతరం కృష్ణంరాజు నటించిన సినీమా పాటలతో గాయకులు అలరించారు. ఈకార్యక్రమంలో ప్రబాస్ ఫ్యాన్స్ అసోసియోషన్ నాయకులు, కృష్ణంరాజు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని కళానీరాజనాలు అర్పించారు.

# గడపగడపకు కార్యక్రమానికి విశేష స్పందన

**బుచ్చి అక్టోబర్ 29 ప్రభాతవార్త** గడపగడపకు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు.

బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రామచంద్రాపురం,పురంధరపురం,నాగాయగుంట గ్రామాలలో ఆయన గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇప్పటి వరకు నియోజకవర్గంలో 24 వేల 9 వందల గడపలు తిరిగామని అన్నారు. ఎక్కడికి వెళ్లినా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశంసిస్తు వైసిపి నాయకులకు ఘన స్వాగతం పలుకుతున్నారని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటేనే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇక చంద్రబాబునాయుడు పని అయిపోయిందని కలలో కూడా ముఖ్యమంత్రి కాలేడని అన్నారు. శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు.

**చిన్నపిల్లల్ని అప్యాయతగా దగ్గర తీస్తున్న ఎమ్మెల్యే**

కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తన పర్యటనలో ఎక్కడ చిన్న పిల్లలు కనబడినా వారిని అప్యాయతగా ఎత్తుకోవడం వారికి బిస్కెట్లు ప్యాకిట్లు ఇవ్వడం చూసి పలువురి ఆయనను అభినందిస్తున్నారు.మహిళలు ఆయనకు హారతులతో ఘన స్వాగతం పలుకుతున్నారు.

ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు.బుచి ్చ నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,ఎంపిడిఒ నరసింహారావు,తహసిల్దారు ప్రమీలా,ట్రాన్స్‌కో ఏడి శ్రీనివాసులు,ఏఇ దయానంద్,ఏఇ సురేష్,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి,పంచాయిరాజ్ స్పెషల్ ఏఇ మల్లికార్జునరావు, మండల కన్వీనర్ చెరో ్ల సతీష్‌రెడ్డి,వైసిపి నాయకులు మోర్ల మురళీ,యిన్నమూరి నరసింహారావు, ఇప్పగుంట విజయ్‌భాస్కర్‌రెడ్డి వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,మోర్ల జయంతి,శ్రీదేవి,పుట్టా లక్ష్మీకాంతమ్మ, చీర్ల ప్రసాద్, రాచూరు సత్యనారాయణ, కోడూరు మధుసూదన్‌రెడ్డి,డాక్టర్ అల్లాబక్ష , భరత్ ,బట్టా ప్రవల్లిక,విల్సన్,శ్రావణ్‌కుమార్,మస్తానయ్య,చెల్లాయపాళెం మురళీ,నాగాయగుంట నాయకులు రాజశేఖర్,సుబ్బరామిరెడ్డి,పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,రెడ్డిపాళెం సర్పంచ్ రమణారెడ్డి, కో అప్షన్ మెంబర్ చిన్నాల్లబక్ష,శ్రీకాంత్‌రెడ్డి పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.





## సింగారెడ్డి డ్రైన్‌ను పరిశీలించిన కలెక్టర్



**వెంకటాచలం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నిడిగుంటపాళెం గ్రామంలో ఉన్న సింగారెడ్డి డ్రైన్ కాలువను జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, ఇరిగేషన్ ఎస్‌ఈ కృష్ణమోహన్, రెవెన్యూ అధికారులు శనివారం పరిశీలించారు. సింగారెడ్డి డ్రైన్ కాలువను పూడ్చి రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారని ఆ గ్రామానికి చెందిన కుంచె శ్రీనివాసులు యాదవ్, మరికొంత మంది రైతులు 2019లో కోర్టును ఆశ్రయించారు. కాలువ పనులు నిలిపివేయాలని కోర్టు స్టే ఇచ్చినా మరలా యథావిధంగా పనులు చేపట్టడంతో రైతులు మరలా కోర్టును ఆశ్రయించారు. దీంతో నవంబరు 11న సింగారెడ్డి డ్రైన్ కాలువ విషయం వాయిదా ఉండడంతో దానికి సంబంధించిన రికార్డులను శనివారం కలెక్టరు క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు.

## 20 కేజిలు గంజాయి పట్టుకున్న సెబ్ అధికారులు



**బుచ్చి అక్టోబర్ 29 ప్రభాత వార్త** బుచ్చిరెడ్డిపాళెం సెబ్ అధికారులు బుచ్చిలోని జొన్నవాడ ఆర్చి వద్ద రాత్రి సమయం లో అనుమానాస్ప దంగా తిరుగుతు గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్న సాయితేజా అనే వ్యక్తిని పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద సుమారు 20 కేజిలు గంజాయి 2 లక్షలు విలువగల గంజాయిని సా ్వధీనం చేసుకున్నట్లు సెబ్ సిఐ సూర్యనారాయణ తెలిపారు.ఈవిషయంపై విచారణ నిర్వహించగా జి .మాముదూరు మండలానికి చెందిన బొంతలరాజు అనే వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారని అన్నారు. అతనిని కూడా అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. గంజాయి స్మగ్గింగుకు సంబంధించి కీలక సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**వింజమూరు, అక్టోబర్29, ప్రభాతవార్త:** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామానికి చెందిన బొమ్ము లక్ష్మయ్యకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. ఎమ్మెలే స్వయంగా లక్ష్మయ్య ఇంటికి వెళ్ళి ఆరోగ్యాన్ని గురించి పరామర్శించి చెక్కును అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్కరూ అనారోగ్యంతో ఇబ్బందిపడకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని సిఎం నిధినుండి నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారి, మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి , సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు లెక్కల సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవికి వెండి ఆభరణాలు బహూకరణ



**వింజమూరు, అక్టోబర్29, ప్రభాతవార్త:** వింజమూరులోని శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశేశ్వరుని ఆలయంలో కొలువుదీరి ఉన్న అన్నపూర్ణా దేవికి శనివారం నడిమూరు ప్రాంతానికి చెందిన సింగరాజు శ్రీనివాసరావ్-పద్మావతి దంపతులు శ్రీనివాసరావ్ తల్లిదండ్రులు వెంకటనరి సింహయ్య-కామేశ్వరమ్మల జ్ఞాపకార్ధం వెండి తొడుగు, కిరీటం, కవచాలు సుమారు 3లక్షల రూపాయల విలువచేసే ఆభరణాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి మల్లిఖార్జునరెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా సింగరాజు శ్రీనివాసరావ్ మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన శివాలయంలో అశేషభక్తజనం ఆదిదేవునికి , అన్నపూర్ణాదేవికి నిత్యం పూజలు నిర్వహిస్తుంటారన్నారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, వరాల తల్లిగా పేరుగాంచిన అన్నపూర్ణాదేవికి తమ మొక్కుల్లో భాగంగా వెండి ఆభరణాలను బహూకరించామన్నారు. తనతండ్రి వెంకటనర్సింహయ్య ఆలయ ఏర్పాటు సమయంలో ప్రధాన అర్చకులుగా సేవలందించారన్నారు. వారి జ్ఞాపకార్ధం మరెన్నో సేవా కార్యక్రమాలను కూడా భవిష్యత్తులో చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో సింగరాజు వెంకటశ్రీధర్, చెల్లెలు వనజ, ఆలయ అర్చకులు ఫణి, ఆలయ కార్యనిర్వాహకులు ప్రకాశం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ విజయానికి యూనిట్ ఇన్‌చార్జ్‌ల కృషి ఎంతో అవసరం



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి యూనిట్ ఇన్‌చార్జ్‌ల పాత్ర, కృషి ఎంతో కీలకమని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టిడిపి మూడవ క్లస్టర్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ రోజు నుంచి ప్రతి టిడిపి కార్యకర్త పార్టీ కోసం ఒక గంట పాటు పనిచేస్తే ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్ల చేర్పులపై ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలన్నారు. క్లస్టర్ పరిధిలోని బూత్ ఇన్‌చార్జులు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఓటు అర్హత కల్గిన వారందరిని పట్టభద్రుల ఎన్నికల ఓటర్ల జాబితాలో నమోదు చేయించాలన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. అభివృద్ధి చేయాలంటే ఒక్క చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమవుతుందన్నారు. క్లస్టర్ సభ్యులతో ఆయన మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నింటిని అధిగమించి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, జిల్లా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి జ్వాలా చంద్రశేఖర్‌రావు, యూనిట్ ఇన్‌చార్జులు కావేటి శివకుమార్, షేక్ షాన్‌వాజ్, మల్లెల రమణయ్య, వార్డుల అధ్యక్షులు కావేటి చినకోటయ్య, పల్లపు కుమార్, పల్లపు మోహన్, బూత్ కన్వీనర్లు పల్లపు ప్రసాద్, పసుపులేటి చంద్రశేఖర్, ప్రళయకావేరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులుగా మన్నెమాల



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త:** కందుకూరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులుగా కావలి మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా శనివారం మన్నెమాల మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో తనకు ఈ పదవి లభించిందన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో కందుకూరు ఎమ్మెల్యే సూచనలతో పనిచేస్తానని తెలిపారు.

## నిరుపేద మహిళలకు రెండు కుట్టు మిషన్లు వితరణ



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శనివారం కలిగిరి ఎస్ఐ యం.సూర్యప్రకాష్‌రెడ్డి రెండు కుట్టు మిషన్లను పేద మహిళల జీవనోపాధికి అందజేశారు. తుఫాన్‌నగర్‌కు చెందిన పేద మహిళలు షేక్ షాజిద్, షేక్ రుఫియా సుల్తానాలకు ఎస్ఐ సూర్యప్రకాష్‌రెడ్డి, ఆయన సతీమణి చరితకృష్ణ తేజస్విల చేతుల మీదుగా ఈ కుట్టు మిషన్లను అందజేశారు. దాత ఎస్ఐ సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తన మామ ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని పేద మహిళలకు కుట్టు మిషన్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు, గౌరవ సభ్యుడు యం.అజిత్‌బాబు, కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాలు పోస్టర్ల ఆవిష్కరణ




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మెగా టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్లను జిల్లాకలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, డిఎస్‌డిఓ యతిరాజ్, సెట్నెల్ సీఈఓ పుల్లయ్యలు శనివారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న క్రీడా సంబరాలు-2022ను జిల్లాలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కబడ్డీ,,వాలీబాల్..బాడ్మింటన్ పోటీలకు సంబంధించి జరిగే ఈ క్రీడలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొని ప్రతిభను చూపాలని..జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## భక్తి,శ్రద్ధతలో నాగులచవితి

**జలదంకి, అక్టోబర్29, ప్రభాతవార్త:** జలదంకి మండలంలో శనివారం భక్తిశ్రద్ధలనడుమ నాగులచవితిని పర్వదినాన్ని జరుపుకున్నారు. ఉదయం వర్షంకురుస్తున్న వేళ మహిళలు ఆయా ప్రాంతాలలోని పుట్టలవద్దకు వెళ్ళి పాలు పోశారు. అనంతరం స్నానాలాచరించి పుట్టలవద్ద పసుపు, కుంకుమ, పండ్లు వంటివి వుంచి సంప్రదాయబద్ధ పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకొని ఉపవాసదీక్షలు పాటించారు. ప్రసాదాలు పంపిణీచేశారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు



**వరికుంటపాడు, అక్టోబర్29, ప్రభాతవార్త:** నాగుల చవితి పండుగను పురష్కరించుకొని మండలంలో అనేక గ్రామాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పుట్టలకు ప్రత్యేకపూజలు నిర్వహించి పాలు సమర్పించారు. అలాగే మండలంలో వున్నటువంటి అనేక నాగార్పమ్మ దేవాలయాలలో భక్తులు పొంగళ్ళు సమర్పించి కాయా, కర్పూరంతో మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పుట్టలవద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## సిమెంటురోడ్డు నిర్మాణంలో అక్రమాలు
## వాహనదారులపట్ల భార ంగా మారిన రోడ్లు



**వరికుంటపాడు, అక్టోబర్29, ప్రభాతవార్త:** జిల్లాకు చిట్టచివర మండలం కావడం ఏవున్నతాదికారి ఈవైపు చూడరని ధీమానో తెలియదుకాని ఇటీవల కాలంలో మండలంలో చేపట్టిన ఆర్‌అండ్‌బిరోడ్లు నిర్మాణపనుల్లో జరిగిన అక్రమాలు బహిర్గతమౌతున్నాయి. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో చేపట్టిన సిమెంటురోడ్ నిర్మాణం కాంట్రాక్టర్ నిభందనలకు విరుద్దంగా తన ఇష్టానుసారంగా రోడ్డు నిర్మాణంచేపట్టారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. సిమెంటురోడ్ నిర్మాణం చేపట్టేముందు ముందు వున్నటువంటి తారురోడ్‌ను తొలగించకుండానే రోడ్‌వేయడంతో ఆనిర్మాణం ఎన్నిరోజులు నిలుస్తుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్ నిర్మాణంకోసం ఉపయోగించిన ఇసుకసైతం స్తానికంగా దొరికే ఇసుకను వినియోగించినట్లు స్తానికుల తెలుపుతున్నారు. రోడ్‌వేసి నెలలు గడుస్తున్నా రోడ్‌సైడు మార్జిన్‌లలో మట్టి తోలక పోవడంతో రాత్రివేళల్లో వాహనదారులు క్రిందపడి దెబ్బలుతగిలిన సందర్భాలు వున్నాయని అంటున్నారు. ఇన్ని అక్రమాలు జరిగినా ఆర్‌అండ్‌బి అధికారులు కమీషన్ లకు కక్కుర్తిపడి ఆవైపు కన్నెత్తికూడా చూడడంలేదని స్తానికులు విమర్శిస్తున్నారు. కాబట్టి జిల్లా అదికారులు స్పందించి సంబందిత కాంట్రాక్టర్ డివిజన్ ఆర్‌అండ్‌బి అధికారులపై చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## ఘనంగా శ్రీరామ మందిరం ప్రథమ వార్షికోత్సవం



**సైదాపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గంగదేవిపల్లి హరిజనవాడలో శ్రీశ్రీ రామ మందిర ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గురువారం ధ్వజారోహంతో ప్రారంభమైన వార్షికోత్సవం శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో మొదలై అభిషేకం, గణపతి హోమం, పూర్ణాహుతి నివేదన తదితర కార్యక్రమాలు నిర్వహించి స్వామివార్లకు కళ్యాణోత్సవం జరిపారు. దీంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడలు



**సైదాపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి సైదాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన క్రీడలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా చివరి రోజు యోగా, బాల్ బ్యాడ్మింటన్, పరుగు పందేలు, పలు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పార్వతమ్మ, క్రీడల నిర్వహణ కార్యదర్శి కోటేశ్వరరావు, మండల పీఈటీలు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెల్లూరులో ఆత్మకూరు నియోజకవర్గ సమావేశం ఈ నెల 31న

**నెల్లూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఈ నెల 31 తారీఖున ఆత్మకూరు నియోజకవర్గం టీడీపీ సమావేశం నిర్వహిస్తున్నట్లు శనివారం టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయం నుండి వెలువడిన ఒక ప్రకటనలో తెలిసింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి.రాఘవేంద్రరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి.లక్ష్మయ్యనాయుడు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గూటూరు.కన్నబాబు, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు బుల్లెతి.రమణ, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌లు పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న వివిధ పదవులు పొందిన నాయకులు తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, సర్పంచ్‌లు తప్పక రావాలని నెల్లూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి ఆ ప్రకటలనలో కోరారు.

## నియోజకవర్గ స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక

**అనుమసముద్రంపేట, అక్టోబర్29, ప్రభాతవార్త:** స్థానిక జడ్పీ హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. రెండురోజులపాటు సాగిన ఈ ఆటల పోటీల్లో మండలంలోని పలు పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. మండల స్థాయి పోటీల్లో చిరమన, గుడిపాడు, కావలియడవల్లి, కెజిబివి, మోడల్ స్కూల్ నుండి పలువురు కీడ్రాకారుల్ని ఎంపిక చేశారు. వారిని నియోజకవర్గస్థాయిలో నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారని ఎంఇఒ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్‌హమీద్, వ్యాయామ ఉపాధ్యాయులు టి.వి.సురేష్, ఎన్.శ్రీనివాసులు, పి.హరికృష్ణ, ఎం.వాసు, బి.పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం



**రాపూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు నిర్వహిస్తున్న అన్నదానం నాల్గవ రోజైన శనివారం నిర్వహించారు. ఉదయం స్వామి వారి ఆలయంలో శ్రీ మహావిష్ణువుకు, శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున్న భక్తులు ఆయ్యప్ప మాలాధారణ చేసుకున్నారు. మద్యాహ్నం స్వామి వార్లకు పూజలు నిర్వహించిన అనంతరం మాలాధరణ చేసిన ఆయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు అన్నదానం నిర్వహించారు. మూడవ రోజు అయ్యప్ప స్వాములకు గోవింద స్వాములకు మద్యాహ్నం బిక్ష కార్యక్రమాన్ని రాపూరులోని జి.పి. నరసింహం ఇంగ్లీషు మీడియం స్కూల్ నిర్వహకులు బోలిగర్ల శివకుమార్, శ్రీలక్ష్మి, దంపతులు నిర్వహించారు. నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొని మద్యాహ్నం బిక్ష స్వీకరించారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు 29 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మొసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణ మండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## రాపూరు తాలుకా ఏన్జీఓ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక

**రాపూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త:** రాపూరు తాలుకా ఏన్జిఒ అసోషియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక శనివారం రాపూరు మండల పరిషత్ సమావేశమందిరంలో ఏకగ్రీవంగా ఎంపికైనది. ఇందులో రాపూరు తాలుకా ఆధ్యక్షుడిగా తోటా మల్లిఖార్జున రావు, కార్యదర్శిగా పిల్లకదుపు చంద్రశేఖర్, అసోషియేట్ అధ్యక్షునిగా కోడవలూరు విజయశేఖర్, కోశాధికారిగా యం.బాస్కర్ లక్ష్మి, ఉపాధ్యక్షులుగా రాజేంద్ర ప్రసాద్, బాలకృష్ణ, కాంతమ్మ, సంయుక్త కార్యదర్శులుగా యం. లక్ష్మణ, టి. చంద్రమోహన్,పి. శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులగా ఉదయని మునుస్వామి లు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, సహాయ ఎన్నికల అధికారి గాదిరాజు రామకృష్ణ రాజులు తెలిపారు. ఈ ఏన్నికలను ఎపి ఎన్జీఓ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగుండ్ల మధు పర్యవేక్షించారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**రాపూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త:** నాగులచవితి పర్వదినాన్ని శనివారం రాపూరు మండలంలో ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయాన్నే తలస్నానాలు ఆచరించి, పోలాలల్లో వున్న నాగుల పుట్ట వద్దకు, శివాలయంలోని నాగుల పుట్ట,రాపూరుమ్మ ఆలయంలోని నాగుల పుట్ట వద్దకు చేరుకోని పుట్టకు ముందు ముగ్గులు వేసి, పసుపు, కుంకుమలు చల్లి, పుట్టకు దారాం కట్టి, పుట్టలో పాలు పోసి నాగ దేవతలకు నేవేధ్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తెలిసి తెలియక తాము చేసిన పోరపాట్లను మన్నించి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని నాగదేవతలకు ప్రార్ధనలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో సైతం ప్రజలు సమీపంలో వున్న నాగుల పుట్టల వద్దకు చేరుకోని మొక్కులు చేల్లించుకోని పూజలు నిర్వహించారు.

## గ్రామీణ పారిశుధ్యం పెంపుకు కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు29 ప్రభాతవార్త:** గ్రామీణ పారిశుధ్యం పెంపునకు కృషి చేస్తున్నామని మండల పరిషత్ అధ్యక్షులు బూడిద వియకుమార్ తెలిపారు. శనివారం నెల్లూరురూరల్ మండలం పాతవెల్లంటి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని ఎంపిడిఓ శైలేంద్రకుమార్‌తో కలపి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంపూర్ణ పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యం పెంపొందుతుందని వివరించారు. ఈసందర్భంగా అవగాహనా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకం అమలును సమీక్షించారు. ఈకార్యక్రమంలో ఇఓపిఆర్‌డి జలజాక్షి, ఎ.ఇ రమణారెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, అక్టోబర్29 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక శనివారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్య క్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరు ధనుంజయరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు



**సైదాపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండలంలో నాగులచవితి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భ ంగా గ్రామాల్లోని భక్తులు నాగుపాము పుట్ట ల వద్ద నోములు నోచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యాలను చుట్టుపక్కల వారికి ఒకరికొకరు పంచుకున్నారు.

## మండల సమీక్షా సమావేశం 31న

**మర్రిపాడు, అక్టోబర్29, ప్రభాతవార్త:** మర్రిపాడు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30గంటలకు మండల సమీక్షా సమావేశం జరుగుతుందని ఎంపిడి పి.నాగమణి తెలిపారు. సోమవారం ఉదయం 10.30గంటలకు ఇర్లపాడు సచివాలయంలో ,మధ్యాహ్నం 2.30గంటలకు డిసిపల్లి సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత ం కార్యక్రమంపై సమీక్షా సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బంది తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి



**బిట్రగుంట, అక్టోబరు 29 ప్రభాతవార్త** బోగోలు మండలంలో శనివారం పలు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో నాగులచవితి పర్వదినాన్ని జరుపుకున్నారు. బోగోలులోని మార్కెట్ సెంటర్‌లో, విశ్వనాథరావుపేటలోని బ్రహ్మంగారి మఠం వద్ద గల నాగులపుట్టకు వేకువజాము నుండే మహిళా భక్తులు క్యూ కట్టి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్లలో వృద్దులను, పేదలను ఇబ్బంది పెట్టొద్దు



**బిట్రగుంట, అక్టోబరు 29 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలలో ఆధార్ అప్‌డేట్ కోసం పలు చోట్ల ఆధార్ యంత్రాలు మొరాయిస్తున్నాయని దీంతో వృద్దులు, పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లకు దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి శనివారం వినతి పత్రం సమర్పించారు. ఆధార్ యంత్రాలు సక్రమంగా పనిచేసేటట్లు చర్యలు తీసుకోవాలని, పేదలు కూలి పనులకు పోకపోతే వారికి పూటకూడా గడవదని మిషన్లు సక్రమంగా పనిచేయకపోతే రోజుల తరబడి పనులు మానుకొని తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని డిప్యూటీ తహశీల్దార్ హామీ ఇచ్చారు. మల్లి వెంట సాదు ప్రసాద్, ఎ.పోలయ్య,ఆత్మకూరు తేజ, ఆత్మకూరు బాలచంద్ర, జొన్నవాడ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మన్నెమాలను సత్కరించిన బోగోలు మత్స్యకారులు



**బిట్రగుంట, అక్టోబరు 29 ప్రభాతవార్త** కావలి వైసిపి సీనియర్ నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి పార్టీ పరిశీలకుడుగా నియమితులైన సందర్భంగా శనివారం చెన్నారాయునిపాళెం సర్పంచ్ కొమరగిరి ఆధ్వర్యంలో మత్స్యకార గ్రామ నాయకులు నాగనగారి శ్రీనివాసులు, వాయల తిరుపతి, ప్రళయకావేరి వెంకట రమణయ్య, బాబు, మామిడి గోవిందు, మామిడి పోలయ్య, కొమరి శ్రీనివాసులు తదితరులు ఘనంగా సత్కరించారు.

## ఆదరణ కేంద్రంలో అన్నదానం

**బిట్రగుంట, అక్టోబరు 29 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో జైఅంబేద్కర్ భీమ్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర కుటుంబ సభ్యులు పేదలకు, రోగులకు అన్నదానం చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతికి వెళ్లి వచ్చిన సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టారని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు తెలిపారు.

## బడుగు శివకృష్ణ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట పంచాయతీ గుమ్మడిబొందల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బడుగు శివకృష్ణ ఇటీవల యాక్సిడెంట్‌కు గురై మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం శివకృష్ణ స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లవేళలా అండగా వుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గుమ్మడిబొందలలోని మాజీ ఎంపిటిసి తుళ్ళూరు మల్లికార్జున స్వగృహానికి వెళ్లి ఆయనతో కొంత సేపు ముచ్చటించారు. పార్టీ బలోపేతానికి రుద్రకోట పంచాయతీలో చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. మాలేపాటి వెంట పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మాజీ ఎంపిటిసి తుళ్ళూరు మల్లికార్జున, రుద్రకోట పంచాయతీ పార్టీ ముఖ్యనాయకులు దాసరి శ్రీనివాసులు, తుళ్ళూరు సుధాకర్, పేరం రవిబాబు, పులుసు లక్ష్మయ్య, ఉప్పాల అచ్చయ్య, ఉప్పాల నరసింహరావు, తుళ్ళూరు ఆదెయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు



**కావలి రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం సిరిపురం క్రాస్ రోడ్డు వద్ద వెలసి వున్న నాగదేవత పుట్ట మందిర వ్యవస్థాపకులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నాగులచవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగదేవతకు పాలు,పండ్లు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులు అన్నదాన ప్రసాదం స్వీకరించారు.

## కండలేరులో 53.519 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), అక్టోబరు 29 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో శుక్రవారం ఉదయానికి 53.519 టీయంసీల నీటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 1130 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వుండగా జలాశయం నుండి లోలెవల్ స్లూయిస్ నుండి 100క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 192 క్యూసెక్కుల నీరు,హెడ్ రెగ్యులేటర్ నుండి సత్యసాయి గంగ కాలువలోకి 1700క్యూసెక్కుల నీరు, పిన్నేరు వాగుకు 150 క్యూసెక్కులు, 1 వ బ్రాంచి కెనాల్‌కు 25 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2167 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు తెలిపారు.

## డాక్టర్ రామస్వామిని సత్కరించిన మాజీ ఎజిపి పోట్లూరి



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ రామస్వామిని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎజిపి న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు దుశ్శాలువాతో సత్కరించి పూలబొకెను అందజేసి అభినందించారు. శనివారం డాక్టర్ రామస్వామిని వైద్యశాలలో ఆయన సత్కరించి మాట్లాడారు. కొవిడ్–19 బాధితులకు విశేష సేవలు అందించి అందరి మన్ననలు డాక్టర్ రామస్వామి అందుకున్నారన్నారు. ఈ జిల్లా నుంచి ఆయనను ఒక్కర్నే ఎంపిక చేసి గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం అందజేయడం ఎంతో గర్వకారణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కావలి బావుటాను ఎగురవేసిన ఘనత డాక్టర్ రామస్వామికి దక్కిందన్నారు. ఇటువంటి ఎన్నో పురస్కారాలు అందుకోవాలని ఆయన కోరారు.

## భక్తిశ్రద్దలతో నాగులచవితి వేడుకలు



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త** నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్ర, శనివారాలు రెండు రోజులు కావలిలో నాగులచవితి వేడుకలు నిర్వహించారు. కావలి పట్టణంలోని కావలి శివాలయం, విష్ణాలయం, కోర్టు ఆవరణం, జెండా చెట్టు సెంటర్‌లోని రామాలయం, వెంగళరావునగర్, ముసునూరు తదితర ప్రాంతాలలో వేంచేసి వున్న నాగ ప్రతిమలకు, పుట్టలకు భక్తిశ్రద్దలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగేంద్ర విగ్రహాలు, పుట్టల చుట్టూ ప్రదక్షణలు చేసి పాలు పోశారు. భక్తులు ప్రత్యేక పూజలతో పాటు ఉపవాస దీక్షలు చేపట్టారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు



**ఆత్మకూరు, అక్టోబర్29, ప్రభాతవార్త:** నాగులచవితి పర్వదినం సందర్భంగా శనివారం ఆత్మకూరులోని పలు నాగదేవత ఆలయాల్లో తెల్లవారు జాము నుండి భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు నిర్వహించారు. నాగేంద్రుడికి పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. పుట్టలో పాలు పోసి నాగేంద్రుడికి నైవేధ్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.

## క్రీడల్లో నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులు ఎంపిక



**మర్రిపాడు, అక్టోబర్29, ప్రభాతవార్త:** అండర్ 14, 17 క్రీడాపోటీల్లో మండలం నుంచి వివిధ క్రీడాంశాల్లో విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో ఎంపికయ్యారని పిఇటి సతీష్ తెలిపారు. మర్రిపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జరిగిన మండల స్థాయి ఆటల పోటీల్లో మర్రిపాడు,మర్రిపాడు ,కెజిబివి బాలికల పాఠశాల, పొంగూరు, పోలిరెడ్డిపల్లి, నందవరం మోడల్ స్కూల్, టిఎన్‌పేట పాఠశాలలు పాల్గొన్నాయన్నారు. ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించగా మర్రిపాడు ఉన్నతపాఠశాల లో 20మంది, టిఎన్‌పేట నుండి 10మంది, పోలిరెడ్డిపల్లి పాఠశాల నుండి 10మంది, పొంగూరు పాఠశాల నుండి 6మంది, కెజిబివి నుడి 8మంది బాలికలు, నందవరం మోడల్ స్కూల్ నుండి 7మంది నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారన్నారు. నవంబరు 7న నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో సత్తా చాటిన వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని సతీష్ తెలిపారు.

## భక్తిశ్రద్దలతో నాగుల చవితి



**కలిగిరి ,అక్టోబర్29, ప్రభాతవార్త;** నమ్ముకున్నవారికోర్కెలు తీర్చే నాదేంద్రస్వామి నాగుల చవితి వేడుకలు శనివారం కలిగిరి మండలంలో ఘనంగా నిర్వహించారు. నాగేంద్రస్వామికి ఒక్కపొద్దులు ఉండే బక్తులు ప్రాత:కాల సమయంలోనే ఒంటి బట్టలపై చల్లని నీటిలో స్నానము చేసి పుట్టకు వార్పు నీరుపోయడంతో నాగేంద్ర స్వామి(సుబ్బరాయుడుగా కూడా పిలుస్తారు)కి ఒక్కపొద్దులు ప్రారంబించారు. అనంతరం తడిబట్టలతో తెచ్చిన గంగాజలంతో పిండిని తయారుచేసి నైవేద్యంగా తలుస్తారు. అందులో మంచినెయ్యతో ఒత్తినివేసి దీపాన్ని వెలిగిస్తారు. వీటితోపాటు మొలకెత్తిన సజ్జలనూ ప్రసాదంగా తలుస్తారు. కొత్తబట్టలు దరించి పుట్టదగ్గర స్వామికి నైవేద్యంగా పెడుతారు. ఘరిష్ట నిష్టతో 24గంటలపాటు కఠిక ఉపవాసం ఉంటారు. మద్యలో పలహారండా పాలు, దువుని ప్రసాదాన్ని తీసుకుంటారు. కఠిక నేలపై పవళిస్తారు. మరుసటిరోజు ప్రాత:కాలమును పుట్టవద్దకు వెళ్లి పాలు ,బియ్యం పిండి,కోడిగుడ్డు పుట్టలో వదిలి నారికేళ నైవేద్యంతో పుట్టవద్ద ఒక్కపొద్దు చెల్లిస్తారు. ఇంటికివచ్చి చేసిన పదార్ధములు స్వామివారికి నైవేద్యంగా సమర్పించి అనంతరంబుజిస్తారు. దీనితో సుబ్బరాయుడు ఒక్కపొద్దు చెల్లించినట్లౌతుంది. ఈపండుగను ఎక్కువగా మహిళలు, పిల్లలు లేనివారు, నవదంపతులు, యువతులు ఒక్క పొద్దులు ఉంటారు. నాగుల చవితికి ఒక్కపొద్దులు ఉంటే యువతులకు మంచి వారితో వివాహాలు జరుగుతాయని, పిల్లలు లేనివారికి సంతానం కలుగుతుందని, నవదంపతులకు పిల్లలు కలుగుతారని పెద్దలు చెపుతుంటారని నానుడి.

## ఘనంగా నాగుల చవితి



**కోవూరు, అక్టోబర్29 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం నాగుల చవితి వేడుకలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతోనిర్వహించారు. మహిళా భక్తులు వేకువజామునే నాగుల పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఈ నాగులచవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వాహకులు చేపట్టారు. స్థానిక పెళ్లకూరు కాలనీలోని నాగులపుట్ట వద్ద వేకువజామునే మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్ని ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కోవూరు తాలూకా యూనిట్ ఏకగ్రీవం



**కోవూరు, అక్టోబర్29 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కోవూరు తాలూకా ఎన్నికలు ఎన్నికల అధికారి పి. సతీష్‌బాబు ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తం ఈ పదవులకు ఒక్కక్కరే నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, అన్ని విధాల వాటిని పరిశీలించిన పిమ్మట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కోవూరు తాలూకా యూనిట్ ఏకగ్రీవంగా ఎన్నికైందని సతీష్‌బాబు ప్రకటించారు

– నూతన కార్యవర్గం అధ్యక్షులుగా బి. సుధాకర్‌రెడ్డి, సహాధ్యక్షులుగా డాక్టర్ వెంకటేష్, ఉపాధ్యక్షులుగా టి. దశరధరామిరెడ్డి, కె. వసంతమ్మ, పి.రాకేష్,ఎం.అశోక్‌కుమార్,ఎన్.నాగేశ్వరరావు, కె.దేవసేన,వి. జయంతి , కార్యదర్శిగా పి. కృష్ణయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్. చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శు లుగా జి. వెంకట్రావు, జి. మాధవి, వి. కళ్యాణ నరసింహారావు, వై. కిరణ్, ఎం. నాగేశ్వరరావు, బి.మోహనకృష్ణ, బి. కిరణ్, కోశాధికారిగా యు. శ్రీధర్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పూలమాలతో సత్కరించారు.

## ఆంగ్ల భాషపై ప్రత్యేక పట్టు సాధించాలి




**కోవూరు, అక్టోబర్29 ప్రభాతవార్త :** ఇంనీరింగ్ విద్యార్థులు విద్యా విధానంలో వివిధ నైపుణ్యాలను అభ్యసించడమే కాకుండా కనీసం ఒక విదేశీ భాషపై పట్టు సాధించాలని టాటా కన్సెల్టెన్సీ సర్వీసెస్ ఆర్‌ఎం డాక్టర్ ఈఎస్ చక్రవర్తి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రథమ బీటెక్ విద్యార్థులకు ఓరియెంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషలో వ్యక్తీకరణలో మరింత నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను మొబైల్ ఫోన్ వాడకాన్ని నియంత్రించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యపై మరింత అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళాశాల కార్యదర్శి ఎన్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఎటువంటి ఆకర్షణకు లోను కాకుండా కళాశాలలో ప్రశాంతమైన వాతావరణంలో తమ భవిష్యత్తును ఉజ్వలంగా నిర్మించుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు పలు సూచనలు చేశారు.

## నారాయణలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**నెల్లూరురూరల్, అక్టోబరు29 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని నారాయణ వైద్య కళాశాలలో శనివారం అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నారాయణ నర్సింగ్ కళాశాలల డడాన్ డాక్టర్ ఎస్ ఇందిర ఆధ్వర్యంలో స్థానిక ఆడిటోరియంలో నిర్వహించిన ఈకార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు నర్సింగ్ కళాశాలల రిజిస్ట్రార్‌లు డాక్టర్ బి.వల్లి, డాక్టర్ అని గ్రేస్ కళైమతిలు ముఖ్యఅతిధులుగా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నర్సింగ్ సేవలనూ ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. రోగి ఆరోగ్య పరిరక్షణ, భద్రత వంటి విషయల్లో నర్సుల పాత్ర కీలకమన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో మారుతోన్న జీవన శైలి కారణంగా వినూత్న వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. ఆధునిక వైద్య విధానాల్లో నర్సుల పాత్రను తెలియజేశేందుకు సదస్సు దోహదపడుతుందన్నారు. 2030 నాటికి దేశవ్యాప్తంగా ఆధునిక నిర్సింగ్ విధానాలు అందుబాటులోకి రాగలవని ఈసందర్భంగా నినదించారు. భారత నర్సింగ్ సేవలను ఆధునీకరించడంతో పాటూ టెలి నర్సింగ్ విధానం ద్వారా సేవలందించే ప్రక్రియను పలువురు నిపుణులు ఈసదస్సులో తమ పరిశోదనాత్మక వ్యాస సమర్పణల ద్వారా వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా 800మంది విద్యార్థులు, 40మంది అంతర్జాతీయ నర్సింగ్ ప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు. నారాయణ అకాడమి ఉన్నత విద్యల రిజిస్ట్రార్ డాక్టర్ సర్వేపల్లి విజయ్‌కుమార్, మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి.రావ్, డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అజయ్ రెజినాల్డ్, ఆపరేషన్స్ హెడ్ రామారావు, డెంటల్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నువ్వుల శివకుమార్, ఎజియం భాస్కర్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదుకుంటాం



**నెల్లూరురూరల్, అక్టోబరు29 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో దివ్యాంగులను అన్నివిధాలా ఆదుకుంటామని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి హామి ఇచ్చారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నగరంలోని వైకాపా రూరల్ కార్యాలయంలో దివా ్యంగులకు ట్రైసైకిళ్ళు తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూరల్‌లో దివ్యాంగులకు ట్రైసైకిళ్ళతో పాటూ వివిద ఉపకరణాలను విరివిగా పంపిణీ చేశామన్నారు. దేశంలో గతంలో ఏముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సం క్షేమం ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన జగన్మోహన్‌రెడ్డి, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలను ఆదరించాలని కోరారు. వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌బికేలో అందుబాటులో ఎరువులు, విత్తనాలు



**సైదాపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సంబంధించిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు, శిక్షణా విద్యార్థులకు శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజన్‌కు అనుగుణంగా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు గ్రామ పంచాయతీలోని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనే జగనన్న లక్ష్యం



**వింజమూరు, అక్టోబర్29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలం లోని నల్లగొండ్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నల్లగొం డ్లలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం మేళతా ళాలు, భాజాభజంత్రీల నడుమ నాయకులు మేకపాటికి స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఇంటింటికి తిరిగి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ కరపత్రాలను అందజేసి ఆ ప్రాంత ప్రజలతో పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పను లు, చేపట్టాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టిన విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అవినీతిలేని పాలనను నేరు గా అర్హులకే అందిస్తున్నా రన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామ సచివాలయ పరి ధిలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం 20లక్షల రూపాయలను మంజూరు చేసిందని , మంజూరైన నిధులను అత్యవసరమైన మౌళికవసరులను సమకూరు ్చకునేందుకు వెసులుబాటును ముఖ్యమంత్రి కల్పించడం శుభప ిరిణామమన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కాలనీలో రోడ్లు, విద్యుత్ మౌళికవసతులు లేని ప్రాంతాల్లో వెంటనే వాటిని ఏర్పాటు చేసేందుకు అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎస్సీ కాలనీలో పలువురు ఆ ప్రాంత సమస్యలను వారి బాధలను నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారి దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే స్పందించిన ఆమె ఎస్టీ కాలనీలో తన సొంత నిధులతో బోరు ఏర్పాటు చేస్తానని , విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల, ఉపసర్పంచ్ భోగేటి ఓబులురెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు ఉంటా రత్నమ్మ, పిఎసిఎస్ ఛైర్మెన్ జూపల్లిరాజారావ్, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సోషల్ మీడియా ప్రతినిధి లెక్కల సుధాకర్‌రెడ్డి, వైసిపి యువజన విభాగ నాయకుడు సూరం వినోద్‌రెడ్డి, సీనియర్ నాయకులు లెక్కల శ్రీనివాసులురెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, నీలంసంజీవరెడ్డి, అన న్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, మందాది గోవిందరెడ్డి, బండి కృష్ణారెడ్డి, మద్దూరి చిన్ని కృష్ణారెడ్డి ,మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పల్లా మధు, భోజనపు గోపి, తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఓ స్వరూపరాణి, కలిగిరి , ఉదయగిరి సిఐలు సాంబశివరావ్, గిరిబాబు, వింజమూరు, దుత్తలూరు ఎస్ఐలు జంపాని కుమార్, బాజిరెడ్డి, ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సకాలంలో లక్ష్యాలు.. నిర్లక్ష్యం తగదు



**కోవూరు, అక్టోబర్29 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యం చూపకుండా ఇచ్చిన లక్ష్యాలు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఎం. ధనలక్ష్మి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని జగనన్న కాలనీ లేఅవుట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ నెలాఖరు నాటికి ప్రతి కాలనీలో ఎంపిక చేసిన గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా వారు అవగాహన పెంచాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రోజువారీగా వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విషయంలో నిర్లక్ష్యం చేపట్టకుండా బాధ్యతగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లేఅవుట్ అధికారులు వారికి కేటాయించిన లేఅవుట్లలో నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కోవూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డిప్యూటీ కలెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ నిర్మాణాలు వేగవంతం కావడమే కాకుండా ఇచ్చిన లక్ష్యాలు సకాలంలో పూర్తికావాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయడమే కాకుండా జిల్లాలోనే కోవూరును ముందంజలో ఉండేలా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా లేఅవుట్ల వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డీఈ జగదీశ్వరి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, గృహ నిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

**ఐక్యతా దినాన్ని ఘనంగా నిర్వహించాలి** నవంబర్ 1వ తేదిన జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, సచివాలయాల్లో ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యతా రన్‌ను నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి తెలిపారు. అదేవిధంగా అన్ని సచివాలయాల్లో ఫొటో ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు.

## మేలు జాతి పశు ఉత్పత్తిపై రైతులు దృష్టి సారించాలి



**కోవూరు, అక్టోబర్29 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖలో పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచేలా అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని డీఎల్‌డీఏ ఛైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ తెలిపారు. కోవూరులోని కొత్తూరులో ఉన్న డీఎల్‌డీఏ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం కావాలి డివిజన్ పరిధిలోని పశు సంవర్ధక శాఖ సహాయకులకు కేంద్రీకృత వీర్యంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలు జాతి పశువులను ఉత్పత్తి చేయడం ద్వారా పాల దిగుబడి ఘననీయంగా పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా పెయ్యదూడలే పుట్టాలనే ప్రధా న లక్ష్యంతో ఈ సెక్స్‌డ్ సెమన్ పాడి రైతులకు అందించి పశువులు ఎదకు రాగానే వీటి ద్వారా నాణ్యమైన దూడల ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పశుసంవర్ధక శాఖ సహాయకులు వారికి కేటాయించిన సచివాలయాల పరిధిలో పాడి రైతులకు మేలుజాతి దూడల ఉత్పత్తికి అవగాహన కల్పిచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ రమేష్ నాయక్ పలు విషయాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో చింతలదేవి కామధేను ప్రాజెక్టు జాయింట్ డైరెక్టర్ వెంకటేష్, పశు సంవర్ధక శాఖ ఏడీ ప్రసన్నాంజనేయరెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చింతలదేవి కామధేను ప్రాజెక్టు జా యింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్‌ను శాలువా పూలమాలతో సన్మానం చేశారు. అనంతరం సెక్స్‌డ్ సెమన్‌ను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రంలో డీఎల్‌డీఏ డైరెక్టర్ మల్లికార్జున్‌రావు, డాక్టర్ నరేష్, తదితరులు ఉన్నారు.

## గ్రామ సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా విధులు చేపట్టాలి



**కోవూరు, అక్టోబర్29 ప్రభాతవార్త :** గ్రామ సచి వాల యాల్లో పనిచేసే ఉద్యోగులు వారికి నిర్దేశించిన విధులు బా ధ్యతలను సక్రమంగా నిర్వ హించాలని సబ్ కలెక్టర్ సుధా కర్‌రావు అన్నారు. కోవూ రులోని ఎంపీడీవో కార్యాల యంలో శనివారం ఆయన ఎంపీడీవో శ్రీహరితో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం గానీ అలసత్వం గానీ ఉండరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏఉద్దేశంతో సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందో ఆ ఉద్దేశం నెరవేరాలంటే సచివాలయ ఉద్యోగులు అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించా లన్నారు. ముఖ ్యంగా ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హత కలిగిన వారందరికీ అందించేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గృహ నిర్మాణాల విషయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లదే కాలకపాత్ర అన్నారు. ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే సహకారంపై అవగాహన కల్పించి నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## 8వేల మేలుజాతి దూడల ఉత్పత్తే ధ్యేయం



**కోవూరు, అక్టోబర్29 ప్రభాతవార్త :** జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 8 వేల మేలుజాతి పెయ్య దూడల ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని , దీని కోసం పశు సంవర్ధక శాఖ సహాయకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య అన్నారు. కోవూరులోని డీఎల్‌డీఏ సమావేశ మందిరంలో శనివారం జరిగిన ప్రత్యేక సదస్సులో ఆయన మాట్లాడుతూ చింతలదేవిలోని కామధేనువు ప్రాజెక్టులో కూడా ఈ మేలుజాతి దూడల సెమన్‌ను స్టాక్ చేసి ఆ ప్రాంతంలో కూడా మేలుజాతి దూడలను ఉత్పత్తి చేసేలా దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి వీఏఏకు పెయ్య దూడ పుట్టించేలా చొరవ తీసుకుంటే వారికి ఇన్‌సెంటివ్‌గా 300 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. పాడి రైతులు తమ పశువులకు ఎదకు వచ్చే సమయాన్ని గుర్తించి సెక్స్‌డ్ సెమన్ నాళికలను సకాలంలో అందించేలా చొరవ తీసుకుని పెయ్య దూడలే పుట్టాలనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పశు పోషణతో పాటు పాల ఉత్పత్తులు పెంచాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఛైర్మన్ గొల్ల పల్లి విజయకుమార్, డిప్యూటీ డైరెక్టర్ రమేష్ నాయక్, ఏడీ ప్రసన్నాంజనేయరెడ్డి, డాక్టర్ నరేష్, డీఎల్‌డీఏ డైరెక్టర్ మల్లికార్జున్‌రావు ఉన్నారు.

## అడ్డగోలు నిర్ణయాలతో రాష్ట్రాన్ని బ్రష్టుపట్టిస్తున్న జగన్ ప్రభుత్వం




**నెల్లూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త–హరనాథపురం** జగన్మోహన్‌రెడ్డి తన అడ్డగోలు నిర్ణయాలతో రాష్ట్రాన్ని బ్రష్టు పట్టిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ అక్రమాల, అప్పు లప్రదేశ్‌గా మారిందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధి కార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో భాగంగా నెల్లూరుకు విచ్చే సిన ఆయన స్థానిక ఆపార్టీ ప్రధాన కార్యాల యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. 2019లో 3లక్షల 30వేల కోట్ల అప్పున్న ఆం ధ్రప్రదేశ్ మూడు సంవత్సరాల మూడు నెలల కాలంలో ఐదు లక్షలకు చేరుకుందన్నారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి కనీసం రోడ్ల మరమ్మత్తులు చేపట్టలేదని విమర్శించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోబంలోకి తీసుకెళ్ళారని, ప్రభుత్వ అడ్డగోలు నిర్ణయాలపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం 200 పర్యాయాలు చివాట్లు పెట్టినా పరిస్థితి మారలేదన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని, ప్రభుత్వంపై సోషల్ మీడియాలలో ప్రజలు తమ అభిప్రాయాలను తెలిపినా వారిని అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరో పిం చారు. పోలీసులు వారి సేవలను పొలిటికల్ సర్వీసులుగా మార్చేశారని, నాయకులకు సహచరులుగా ఉండాల్సిన పోలీసులు అనుచరులుగా మారి సేవలదించడం బాదాకరమన్నారు. పట్టబద్రుల ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా జరగడం లేదనారు. నిబంధనలకు విరుద్దంగా అధికారులు పూర్తిచేసిన ఫారం 18తో ధరఖాస్తు చేసుకుంటే వాటిని తిరస్కరిస్తున్నారని ఆరోపించారు. వైసిపి నాయకుల కనుసన్నల్లో ప్రక్రియ కొనసాగుతుందని ఆరోపించారు. సోమవారం అన్ని జిల్లాలలో దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఏపిలో ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికలు జరగవని గతంలోనే రుజువయిందన్నారు. ఎలక్ష న్‌ల పేరుతో సెలక్షన్‌లు చేసి కలెక్షన్‌లు దండుకున్నారని విమర్శించారు. జగన్‌కు కౌంట్‌డౌన్ మొదల యిందని, రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత కోల్పోయాడన్నారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలకు పేర్లుమార్చి తమవిగా చెప్పుకుంటున్నారని, ఇప్పటి వరకు రాష్ట్రానికి ఏఏ పథకం కింద ఎంతెంత ఖర్చు చేశా రో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల కష్టాలు పట్టని జగన్‌ను గద్దె దించే రోజులు దగ్గర్లోనే ఉన్నా యన్నారు. యువతకు ఎలాంటి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించకపోగా ఉన్న పరిశ్రమలపై అనవసర మయిన ఆంక్షలు విధిస్తూ యిబ్బందులకు గురిచేస్తున్నారని ఇందుకు తిరుపతిలోని అమరాన్ బ్యాటరీ సంస్థే ఉదాహరణని చెప్పుకొచ్చారు. పొల్యూ ష్యన్ సర్టిఫికేట్ పేరుతో సంస్థ యాజమాన్యాన్ని తీవ్ర యిబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. రాజధాని విషయంలో తమ పార్టీ అమరావతికే కట్టుబడి ఉందని స్పష్టం చేసిన భాను ప్రకాష్‌రెడ్డి, అసెంబ్లీ సాక్షిగా తన మద్దతును ప్రకటించి ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు. రాష్ట్ర రాజధాని అమరావతి కోసం అక్కడి రైతులు 33వేల ఎకరాలను స్వచ్ఛందంగా అందించి కోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తుంటే అడుగడుగునా ఆంక్షలు విధిస్తూ యిబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజా మద్దతుతో రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ద చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈసమావేశంలో నాయకులు గడ్డం విజయకుమార్, ప్రసన్న, గిరికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ ఎస్ఈకి చీఫ్‌జనరల్ మేనేజర్‌గా పదోన్నతి



**నెల్లూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త–హరనాథపురం** ధక్షణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఎస్‌పిడిసిఎల్) జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీర్‌గా పనిచేస్తున కాం ద్ర విజయకుమార్‌రెడ్డికి సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నాతాధికారులు సోమవారం ఉత్త ర్వులు జారీ చేశారు. గత ఐదేళ్ళుగా ఉమ్మడి నెల్లూరు జిల్లాకు సేవ లందించిన ఆయన పదోన్నతిపై తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసంద ర్భం గా పలువురు జిల్లా ఉన్నతాధికారులతోపాటు వైఎస్ఆర్ యూనియన్ నె ల్లూరు జిల్లా కార్యదర్శి జివి శివయ్య తదితరులు ఆయనకు శుభా కాం క్షలు తెలియజేశారు. ఈసందర్భంగా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణలో తనకు సహకరించిన జిల్లా అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ధర్మల్‌స్టేషన్‌ను ప్రైవేటీకరించవద్దంటూ వినతి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 29 ప్రభాతవార్త** జిల్లాలోని శ్రీదామోదరం సంజీవయ్య ధర్మల్ పవర్‌స్టేషన్‌ను ప్రైవేట్‌పరం చేయవద్దంటూ శ్రీదామోదరం సంజీవయ్య ధర్మల్ పవర్‌స్టేషన్ (ఎస్‌డీఎస్‌టీపీఎస్) విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక ప్రతినిధులు శనివారం జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబుకు వినతిపత్రం అంద జేశారు. శ్రీదామోదరం సంజీవయ్య ధర్మల్ పవర్‌స్టేషన్‌ను ప్రైవేటీకరణ చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీర్మా నించిందని ఆ వినతిపత్రంలో పేర్కొన్న వారు అందుకు అనుగుణంగానే టెండర్ ప్రక్రియ వేగవంతం చేశా న్నారు. ధర్మల్‌స్టేషన్‌ను ప్రైవేట్‌పరం చేయవద్దని సంస్థలో పనిచేస్తున్న ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగిని క్రమబద్దీ కరించాలని..ధర్మల్ స్టేషన్ నిర్మాణం కారణంగా భూములు మరియు ఇళ్ల కోల్పోయిన ప్రతి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగాలు ఇవ్వాలని వారా వినతిపత్రంలో కోరారు.

## రూరల్లో శాస్త్రోక్తంగా నాగుల చవితి పూజలు



**నెల్లూరురూరల్, అక్టోబరు29 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో శనివారం నాగుల చవితి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కనుపర్తిపాడులోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో వ్యవస్థాపక ధర్మ కర్త వెందోటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. వివిద ఆలయాల్లో ఈసందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు, సేవలు జరిగాయి. మహిళలు నాగుల పుట్టల వద్ద పూజలు చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## భక్తులకు అన్నదానం



**నెల్లూరు, అక్టోబరు29 ప్రభాతవార్త** నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని స్థానిక శెట్టిగుంటరోడ్డు నాగేంద్రనగర్ పుట్ట వీధిలోని నా గేంద్రుని పుట్టవద్ద పండుగ వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పుట్ట వ ద్దకు చేరుకుని భక్తి శ్రద్దలతో పూజలను చేపట్టారు. భక్తుల సంఖ్యను ముందుగానే అంచనా వేసుకున్న ఆలయ నిర్వాహకులు అన్నీ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పూజ ప్రక్రియ అనంతరం భక్తులు తీర్థప్ర సాధాలను అందజేశారు. అలాగే పర్వదినాన్ని పుర స్కరించుకుని శివసాగర్–హరిత దంపతుల సహ కారంతో మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతు ప్రతి ఏటా నాగులచవితి పండుగను పురస్కరించుకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులోభాగంగా అన్నదానం, ఉత్సవం, తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అన్నదానానికి సహకరించిన వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కుక్కపల్లి శ్రీనివాసులు, కె.సుబ్బా రావు, సిహెచ్.వెంకటరమణ, తిరుపతయ్య, కె.వెంకటేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**నెల్లూరురూరల్, అక్టోబరు29 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తున్నామని శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ – మనప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం 27వడివిజన్ స్థానిక చంద్రమౌళినగర్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షే మమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివ రించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామిలను నెరవేర్చడమే కాక సంక్షేమం అందరికీ అందుతుందా లేదా తెలుసుకునేందుకు గడపగడపకూ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. స్థానిక సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ముందుకుసాగారు. స్థానిక కార్పో రేటర్ భీమినేని మురహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికవర్‌లో పక్షవాతం అవగాహనా సదస్సు




**నెల్లూరురూరల్, అక్టోబరు29 ప్రభాతవార్త** నగరంలోని మెడికవర్ హాస్పటల్ న్యూరాలజి విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ పక్షవాత నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాస్పటల్ సెంటర్‌హెడ్ డాక్టర్ గణేష్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో న్యూరాలజిస్ట్ డాక్టర్ దీక్షాంతి నారాయణ్ ముఖ్యఅతిధిగా వైద్యులు, సిబ్బంది కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆధునిక సేవలు అందిస్తోన్న వైద్యులను సత్కరించారు. ఈసందర్భంగా నిర్వహించిన అవగాహనా సదస్సులో వారు మాట్లాడుతూ, పక్షవాత రోగులు ఎక్కువవుతోన్న తరుణంలో వారిలో మెదడు పోటు వారు అత్యధికంగా ఉంటుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సకాలంలో వ్యాధిని గుర్తించి సంబంధిత వైద్యుని సంప్రదించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చునా న్నారు. ప్రపంచ వ్యాప్తంగా 1.22కోట్ల మంది ఈవ్యాధితో బాధపడుతున్నారని, నలుగురిలో ఒకరికి వ్యాధి ఉంటుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. శరీరం అదుపు తప్పడం, మూతి వంకర పోవడం, మాట తడబడడం, చెయ్యి మొద్దుబారడం వ్యాధి లక్షణాలన్నారు. న్యూరోసర్జన్ డాక్టర్ గంగపట్నం దినేష్ మాట్లాడుతూ, లక్షణాలు కన్పించిన గంట నుండి నాలుగు గంటలలోపు రోగిని సంబంధిత హాస్పటల్‌కు చేరిస్తే ఫలితం ఆశాజనకంగా ఉంటుందన్నారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ వైష్ణవి మాట్లాడుతూ, రక్తపోటు, మధుమేహం, అధిక బరువుతో పాటూ మద్యం, ధూమపానం అలవాటు ఉన్నవారికి వ్యాధి సంక్రమి స్తోందని, వత్తిడికి దూరంగా ఉండడం, వ్యాయామం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రిం చవచ్చని సూచించారు. మెడికవర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మార్కెటింగ్ రీజనల్‌హెడ్ ఉదయభాస్కర్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో నాగుల చవితి వేడుకలు

**నెల్లూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త–హరనాథపురం** నాగుల చవితి, నాగపంచమి పర్వదినాలను పురస్కరిం చుకుని నగరంలోని మూలాపేట, నాగేంద్ర నగర్, పుట్ట వీధి, బాలాజీనగర్, హరనాథపురం, వేదాయపాళెం తదితర ఆలయాలలో భక్తులు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా నాగశిలలు, నాగేంద్ర స్వామి ఆలయంలో వెలసియున్న నాగేంద్రుని పుట్టలో పాలు, సజ్జలు, గ్రుడ్డు తదితర స్వామివారికి ప్రీతికరమయిన పదార్ధాలను అందించి తమ మొక్కులు తీర్చుకున్నారు. పుట్ట చుట్టూ ప్రదక్షలు చేసి దారాలు చుట్టారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పుట్టలోపాలు పోసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

## జిల్లాకు చెందిన యువతకు ఉచిత శిక్షణ

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 29 ప్రభాతవార్త** జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ (డిఆర్‌డిఏ)–సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్..ఎంటర్‌ప్రైజెస్ ఇన్ ఏపీ (సీడాప్)ల ఆధ్వర్యంలో జిల్లాలోని యువతకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం–ట్రావెల్ మేనేజ్‌మెంట్ వారి ద్వారా ఫెసిలిటీ మేనేజర్..టూర్‌మేనేజర్..మీటింగ్ కాన్ఫరెన్స్ ఈవెంట్‌ప్లానర్ రంగాలకు సంబంధించి ఉచితంగా శిక్షణ ఇప్పించడంతోపాటు ప్రముఖరంగాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరు నెలలపాటు ఈ శిక్షణ వుంటుందన్న ఆయన శిక్షణా కాలంలో ఉచిత బోజనవసతి కల్పించడంతోపాటు రెండు జతల యూనిఫామ్, శిక్షణకు సంబంధించిన మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికేట్ ఇప్పించడంతోపాటు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. డిప్లమో..గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్, బీఈ, ఇంటర్మీడియట్ పూర్తిచేసిన స్త్రీ..పురుషులు ఈ శిక్షణ పొందేందుకు అర్హులుగా పేర్కొన్న పీడీ ఆసక్తి..అర్హత కలిగిన వారు ఈనెల 31న ఉదయం 10 గంటలకు గొలగమూడిలోని వెంకయ్యస్వామి గుడి సమీపంలోని ఐఐటీఎం శిక్షణాకేంద్రానికి రావాలన్నారు.మరిన్ని వివరాలకు 99082437376, 9493513896, 8978878710 నంబర్లను సంప్రతించాలని కేవీసాంబశివారెడ్డి ఆ ప్రకటనలో సూచించారు.

## మాలకొండలో ప్రధాని సాంకేతిక సలహాదారు



**వలేటివారిపాలెం అక్టోబరు 29, ప్రభాతవార్త** మండలంలోని మాల కొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని శని వారం భారత ప్రధాని సాంకేతిక సలహాదారు గుండ్ర సతీష్‌రెడ్డి కు టుంబ సభ్యులతో కలిసి దర్శించా రు.మాలకొండ ఆలయంలో వారి చే సుదర్శ నయాగం నిర్వహిం చారు.అనంతరం ప్రధాన ఆలయంలో వారిచే స్వా మివారికి ఆలయ అర్చకులు గౌరీశంకర్ ప్రత్యేక పూజలు చేయిం చారు.తదుపరి మాలకొండలో ఉచిత అన్నప్రసాదాలు స్వీకరిం చా రు.సతీష్‌రెడ్డి దాతృత్వంతో ఈ రోజు మాలకొండ భక్తులుకు ఉచిత అ న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయల ఏసీ కె.బి శ్రీనివాసు లు తెలిపారు. కందుకూరు సీఐ సుబ్బారావు, ఎస్సై సుదర్శన్‌లు శాంతిభద్రతలను పర్యవేక్షించారు.